మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా

# రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తాం

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఉండి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా నారాయణపేటకు విచ్చేసిన మంత్రి బండి సంజయ్ జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్కు వద్ద కొనసాగుతున్న సమ్మెకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకె అరుణ సమ్మె దగ్గరకు వెళ్లి సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించిమాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో మీ తరఫున పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ రతంగ్ పాండ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, బీజేపీ నాయకులు సత్య యాదవ్ రఘువీర్ యాదవ్,సమగ్ర శిక్ష ఉద్యోగుల జాక్ చైర్మన్ ఎల్లాగౌడ్, అల్తాఫ్, విజయ, గౌరమ్మ, రాజేశ్వరి, రాములు, హర్షద్, రవి, కృష్ణ కుమార్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి బండి సంజయ్, ఎంపి డికె అరుణ

## పర్యాటక రంగ అభివృద్ధి కోసం

# 30 ఏండ్ల క్రితమే ప్రణాళికలు

**మాజీ మంత్రి డీకే సమర సింహ రెడ్డి**

**గద్వాల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం గత 30 సంవత్సరాల క్రితమే జూరాల ప్రాజెక్ట్ వద్ద డిపిర్ ను రూపొందించి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతు జూరాల ప్రాజెక్ట్ వద్ద బృందావన్ గార్డెన్ కంటే మంచిగా ఉండేవిధంగా పర్యాటక కేంద్రం అభివృద్ధి చేసేందుకు నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ 30 సంవత్సరాల కాలవ్యవధిలో పర్యాటక రంగం అభివృద్ధికి నోచుకోలేద ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పురాతన ఆలయాలు, దర్గాలు, కోట ఉందన్నారు. జూరాల ప్రాజెక్ట్ లో కృష్ణా నది నీరు ఎల్లప్పుడు నిలువ ఉండటంతో అక్కడ పర్యాటకరంగం అభివృద్ధి చేయడం వల్ల ప్రభుత్వంకు ఆదాయం వస్తుంది అన్నారు. గద్వాల నుండి జూరాల ప్రాజెక్ట్ వెళ్లే రోడ్డు, ధరూర్ మండలం లోని కొన్ని రహదారులను ఇరిగేషన్ శాఖ పరిధిలోకి మార్చి రోడ్లు వేయించానని తెలిపారు. ఇక్కడ ఉన్న ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వనపర్తికి తరలించడం సరైన పద్ధతి కాదన్నారు. కృష్ణా నదిపై జూరాల ప్రాజెక్ట్, నెట్టెంపాడు ప్రాజెక్ట్, తుంగభద్ర నది పై ఆర్ డీ ఎస్, తుమ్మిళ్ల, గట్టు ఎత్తి పోతల పథకాలు ఉండగా సీఈ కార్యాలయం వనపర్తికి ఎలా తరలిస్తారాని ప్రశ్నించారు. నూతన కోర్టు కాంప్లెక్స్‌ను గద్వాల తాలూకా అభివృద్ధి దృష్టిలో విశాలమైన స్థలంలోనే నిర్మించాలను సూచనలు చేశారు. విలేకరుల సమావేశంలో జనార్దన్ రెడ్డి, భీమ్ రెడ్డి, యోగేశ్వర్, మస్తాన్ తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సమర సింహారెడ్డి

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**కెఎల్‌ఆర్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు కిట్ల పంపిణీ కార్యక్రమంలో**

**పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**పెబ్బేరు డిసెంబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో కేఎల్‌ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కే కృష్ణకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి ,పాల్గొని క్రీడాకారులకు కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం భౌతిక దృఢత్వం ఏర్పడుతుందని అప్పుడే చదువుపై శ్రద్ధ వస్తుందని క్రీడారంగంలో రాణించిన వారు సైతం విద్యారంగంలో కూడా రాణిస్తారని తెలిపారు. క్రీడలకు సంబంధించిన ప్రభుత్వ పరంగా అందాల్సినటువంటి అన్ని విషయాలలో మీకు తోడుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కార్వాకుల వెంకటరాముల యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, డిప్యూటీ తాహశీల్దార్ లక్ష్మీకాంత్, వనపర్తి జిల్లా మత్స్యకార్మిక చైర్మన్ నందిమల్ల యాదయ్య, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, మన్యం, వెంకటరత్నం నాయుడు, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, ముస్తాక్, నరేందర్, మహేశ్వర్ రెడ్డి, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,హరి కుమార్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్, ఆనంద్ సాగర్, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్దన్ సాగర్, ఎండి బాబా, వెంకటేష్, పి అనిల్, నరేష్, కేఎల్ ర్ స్పోర్ట్స్ నిర్వాహకులు ఎండి అప్సర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



క్రీడాకారులకు కిట్ల పంపిణీలో పాల్గొన్న జిల్లెల్ల చిన్నారెడ్డి

## మాజీ ఎంపీని పరామర్శించిన మాజీ మంత్రులు,ఎమ్మెల్యే

**దేవరకద్ర, డిసెంబరు 26 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథంను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెం కటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ ఎర్రబెల్లి, దయాకర్‌రావు లతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్ రెడ్డి మాజీ ఎంపీను పరా మర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ఆల ధైర్యం చెప్పినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.




వైద్యులతో మాట్లాడుతున్న హరీష్‌రావు

## వెనుకబడిన ప్రాంతాల

# అభివృద్ధే లక్ష్యం

**2018లో 112 జిల్లాలను ఆస్పిరేషన్ డిస్ట్రిక్స్‌గా గుర్తింపు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**నారాయణపేట జిల్లా నర్వ (మం) రాయికోడ్‌లో**

**ఎంపి డీకే అరుణ, ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి పర్యటన**

**కేంద్రం పథకాల అమలు తీరు సమస్యలపై ఆరా**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 26 ప్రభాతవార్త:** వెనుకబడిన జిల్లాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ అన్నారు. నారాయణపేట జిల్లా నర్వా మండలం రాయికోడు గ్రామంలోని పిహెచ్‌సి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఎంపీ డీకే.అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన పర్యటించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, అమలు తీరు, సమస్యలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2018 లో దేశంలో మొత్తం 112 జిల్లాలను ఆస్ప్రేషన్ డిస్ట్రిక్స్ గా గుర్తించారని, ఆ జిల్లాల్లో కేంద్ర మంత్రులు పర్యటించడం, పథకాల అమలులో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత పటిష్టం చేసేందుకు ఇంకా క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. నీతి అయోగ్ ద్వారా క్షేత్ర స్థాయిలో పరిశీలన కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 3 జిల్లాలను మరో 10 మండలాలను (అస్ప్రేషన్ బ్లాకులు) వెనుక బడిన ప్రాంతాలుగా కేంద్రం గుర్తించిందన్నారు. అందులో భాగంగానే ఇవాళ నారాయణపేట జిల్లా రాయికోడ్‌లో అంగన్వాడీ, ప్రైమరీ స్కూల్, ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్లను సందర్శించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో క్షేత్ర స్థాయిలో అమలవుతున్న ప్రజా సేవలు, ఇబ్బందులు తెలుసుకుంటామని, క్షేత్రస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు చేరాలన్నదే లక్ష్యమన్నారు. తెలంగాణలో అస్పిరేషన్ డిస్ట్రిక్స్ లో క్షేత్రస్థాయి పరిశీలన బాధ్యత తనకు అప్పగించారని వెల్లడించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలలో పర్యటించి అక్కడి పరిస్థితులు తెలుసుకోవడం జరిగిందని, నేడు కర్నాటకలోని యాదగిరి, రేపు రాయచూర్, గద్వాలలోని గట్టులో పర్యటిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం నిధులు దుర్వినియోగం కాకుండా క్షేత్ర స్థాయిలో ప్రజలకు, లబ్ధికారులకు ప్రతి రూపాయి చేర్చడం కోసమే ఈ పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అభివాదం చేస్తున్న కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్



రాయికోడ్ లో పర్యటిస్తున్న బండి సంజయ్, చిత్రంలో ఎంపీ డీకే అరుణ

# విద్య, వైద్యం వ్యవసాయానికే ప్రాధాన్యం

**విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 26 ప్రభాత వార్త:** విద్య, ఉపాధి, వైద్యం, వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం ప్రజా ప్రభుత్వం ఇస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ పట్టణం లోని మథర్సా ఇస్లామీయా కాషిఫ్ ఉల్ ఉలూమ్ సంస్థలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా నిబద్ధతతో విద్య అభివృద్ధికి పాటుపడుతున్న ఇటువంటి సంస్థలు చాలా ఉన్నాయని అటువంటి సంస్థలకు కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గతంలో ఈ సంస్థకు విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీరికి అవసరమైన కంప్యూటర్ కూడా అందించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి అనేది ఒక సంవత్సరంలో సాధ్యం కాదని ఒక్క సంవత్సరంలోనే 50 సంవత్సరాల పేదరికం దూరం కాదని అలా భావించడం కూడా కష్టతరమని ఆయన అన్నారు. రైతును బ్రతికించుకోవడం, నాణ్యమైన విద్యను , వైద్యాన్ని ఉచితంగా అందించడం, నిరుద్యోగ యువతకు అండగా నిలిచి ఉపాధి అందించడం ఇవి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు అని అందుకే బడ్జెట్‌లో సైతం ఎక్కువ నిధులు వీటికి కేటాయించి బడ్జెట్ లో కేటాయించిన ప్రతి పైసా నిజమైన లబ్ధిదారుడికి చేరాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మీ ఆలోచనలు మీ సలహాలు తీసుకొని మహబూబ్‌నగర్ ను తెలంగాణ రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, నూరూల్ హాసన్, రఫీక్ పటేల్, సమద్,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ , మోయిస్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**



వ్యాపార సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టి అందుకు అనుగుణమైన వ్యాపారాలను ఎంచుకొని రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదురుగా మహమ్మద్ సుల్తాన్ అలీ నూతన వ్యాపారం రాయల్ చికెన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. సుల్తాన్ అలీ సుదీర్ఘకాలం సౌదీ అరేబియాలో ఉపాధి పొంది తిరిగి స్వగ్రామంలో వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సుల్తాన్ అలీ కుటుంబ సభ్యులు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహమ్మద్ నిజాం, శ్రీను, బచ్చన్నయాదవ్, జక్కా రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ హసన్, మహమ్మద్ ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్

# పనులు వెంటనే చేపట్టాలి

**కేంద్ర మంత్రికి సిపిఎం నాయకులు వినతి**



మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నారాయణపేట జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి జిల్లాను అభివృద్ధి చేయాలని కృష్ణ వికారాబాద్ రైల్వేలైన్ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ గురువారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి, గోపాల్, మహేష్‌కుమార్‌లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపి డీకే అరుణకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉందని, ఇక్కడ వ్యవసాయ రంగానికి సరైన నీటి సౌకర్యాలు,లేక పరిశ్రమలు లేక నిరుద్యోగులకు ఎటువంటి ఉపాది లేక యువకులు – మిగతా3లో..

## స్థానికంలో

# పెరుగుతున్న పోటీలు

- పదుల సంఖ్యలో ఆశావహులు
- బీఆర్ఎస్,బీజేపీల కంటే కాంగ్రెస్‌లోనే పోటీలెక్కువ
- రిజర్వేషన్లపై వీడని సందిగ్ధం
- నూతన సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థుల్లో నూతనోత్సహం

**భూత్పూర్,డిసెంబరు 26,ప్రభాతవార్త :** రాబోయే రెండు నెలల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఆయా పార్టీల నుంచి టికెట్లనాశించే అభ్యర్థులు తీవ్రంగా ఉబలాటపడుతున్నారు.గతంలో కంటే ఈ సారి స్థానిక ఎన్నికలకు ఆశావహులు ఎక్కువేనని చెప్పవచ్చు.పదేళ్ల తర్వాత అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీతత్వం పెరిగింది. కష్టకాలంలో కాంగ్రెస్‌ను అంటిపెట్టుకుని ఉంటూ పార్టీ విజయానికి కృషి చేశామని,పార్టీని అధికారంలోకి తీసుకువచ్చామనే ధీమాతో కాంగ్రెస్ సీనియర్లు టికెట్టు మాకంటే మాకని ముందుకు వస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యేలు,ఎంపీలకు తలనొప్పిగా మారనున్నాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్త మౌతోంది.భూత్పూర్ అర్బన్ కంటే రూరల్‌లో అభ్యర్థుల స్పర్థలు పెరిగాయనే చెప్పాలి.గత ప్రభుత్వం తండాలను పంచాయతీలు మార్చడంతో భూత్పూర్ మండలంలో మొత్తం 18గ్రామపంచాయతీలు, 10ఎంపీటీసీలు,ఒక జెడ్పీటీసీ,ఒక ఎంపిపి పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. మండలంలో చాలా మటుకు బీఆర్ఎస్‌కు చెందినవారు స్థానిక సంస్థలలో వివిధ పదవులలో ఉన్నారు.అయితే ఎంపిపి,జెడ్పీటీసీల పదవులకు ఇంకా రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో అభ్యర్థులు సంగ్దిద్ధంలో ఉన్నారు.బీఆర్ఎస్,బీజేపీల కంటే కాంగ్రెస్‌లోనే పోటీతత్వమెక్కువేనని చెబు తున్నారు.ఎంపిపి ఎస్టీ జనరల్ రిజర్వు అయితే ఈ పదవి కోసం మండల ఎస్టీ నాయకుడు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పోతులమడుగు గ్రామ మాజీ సర్పంచి హరియా నాయక్ ప్రధానంగా పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది.జిల్లా పరిషత్‌చైర్మన్ పదవీ జనరల్‌కు కేటాయిస్తే జెడ్పీటీసీ గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్ పదవీ కోసం భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,మద్దిగట్ల కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్నారు.వీరిరువురు కాంగ్రెస్ – మిగతా3లో..

# కమ్యూనిస్టులు ఏకం కావాలి...

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల నరసింహా
- ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భవోత్సవం
- ఎరుపు మాయమైన నాగర్ కర్నూల్
- ఘనంగా ఉత్సవాలు
- ఆకట్టుకున్న కమ్యూనిస్టుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కమ్యూనిస్టు సోదరులు




సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 26 ప్రభాత వార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 26తో సరిగ్గా భారతదేశంలో పురుడు పోసుకొని 100 సంవత్సరాలు అవుతున్నటువంటి సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభించిన పార్టీ శ్రేణులు నాయకులు నాగర్ కర్నూల్ పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ నాగర్ కర్నూల్ బస్టాండ్ ఎదురుగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి.అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ సభను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 100 సంవత్సరాలలో భారత రాజకీయ ముఖచిత్రం అనేక వడోదడుకులను ఎదుర్కొందని కులం, మతం, ప్రాంతం, భాష అనేక అంశాలపై ప్రభావితమై దేశంలోని రాజకీయ పార్టీలు అనేక పరిణామాలు సృష్టించాయని కానీ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో పురుడుబోసుకున్న తర్వాత నాటి నుండి నేటి వరకు నాడు గద్దర్ విప్లవ వీరుల ఉద్యమ పోరాటాల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని దేశ స్వతంత్ర ఉద్యమంలో వేలాది మంది అమరులను బలిదానాలు ఇచ్చి రవి అస్తమించని సామ్రాజ్యం అని విర్రవీగిన బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొట్టడం కోసం జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ అగ్ర భాగాన నిలిచిందన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు,సుఖుదేవ్, రాంప్రసాద్, బిస్మిల్లా ఖాన్,చంద్రశేఖర ఆజాద్ , చంద్ర రాజేశ్వరరావు, రణధీర్, పిసి జోషి, ఇంద్రజిత్ గుప్తా, ఏబీ వర్ధన్, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి అనేకమంది మార్క్సిస్టు మేధావులు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి వారి జీవితాలు ధారపోశారని కొని యాడారు.ప్రజా సమస్యల పరిష్కారంకోసం అసువులు వాసిన అనేకమంది కమ్యూనిస్టు యోధులకు వాళ్ళు నివాళులర్పించారు. ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం 100 సంవత్సరాలు నవ యువకుల్లాగా ముందుకెళ్తున్నటువంటి ఈ శుభ సందర్భంలో దురదృష్టవశాత్తు 60 సంవత్సరాల క్రితం చీలిపోయిన కమ్యూనిస్టు ఉద్యమం మళ్లీ ఏకతాటిపై కొచ్చి దేశంలో కులం మతం ప్రాంతం పేరుతో విద్వేషాలు జరుగుతున్నటువంటి ఈ తరుణంలో ప్రజలు రక్త మాంసాలలో ధారాబోసి సంపాదించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రభుత్వాలు అప్పనంగా ప్రవేటు కంపెనీలకు అప్పగిస్తున్నటువంటి ఈ తరుణంలో వాటి రక్షణ కోసం కమ్యూనిస్టులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ డిసెంబర్ 26నుండి 2026డిసెంబర్ 26వరకు సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా అనేక సెమినార్లు ర్యాలీలు బహిరంగ సభలు అనేక అభ్యుదయ కార్యక్రమాలు శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్, మరో రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్,జిల్లా కార్యవర్గసభ్యులు టి.నరసింహ,కే ఏసయ్య, ఆర్.ఇంద్ర, పి విజయ, ఈర్ల చంద్రమోళి, పార్టీ జిల్లా సమితి నాయకులు శంకర్ గౌడ్, కృష్ణాజి, రవీందర్, బొల్లెద్దుల శ్రీనివాస్, శివశంకర్, బండి లక్ష్మీపతి,కిరణ్,ప్రేమ్‌కుమార్,ఆలేరు,అంజి,మధుగౌడ్,ఖాజా, జి.కురుమయ్య, మంగంపేట శీను, శ్రీనివాసులు, శివకుమార్, తుపాకుల వెంకటేష్, మల్లయ్య, గోపాల్, కృష్ణయ్య, కేశవులు, రవీందర్‌చారి తదితర నాయకులు పెద్ద ఎత్తున ప్రజాసంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో నల్గొండ గోడ పత్రిక విడుదల

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 26 ప్రభాతవార్త :** ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం వనపర్తి పాలిటెక్నిక్ ఆవరణంలో జిల్లా నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి. కృష్ణయ్య మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ మహాసభల్లో విద్యారంగా ప్రతిష్టత కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, బలోపేతం కోసం చర్చించనునట్లు వారున్నారు. మహాసభలకు హాజరై ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు ఓడి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అధికసంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు బి.వెంకటేష్ ,హామీద్,పి.శ్రీనివాస్ గౌడ్,టి.తిమ్మప్ప లక్ష్మణ్ నాయక్,బక్కన్న,సూరయ్య,అయోధ్య రాములు,జి కృష్ణ ,నరసింహ, జే.గంగన్న, అక్బర్, గోపాల్,టీకే ప్రవీణ్,చిన్నస్వామి, అర్జున్, రాములు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను విడుదల చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు

## 28న శని త్రయోదశి ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి,డిసెంబరు 26 ప్రభాతవార్త :**నందివడ్డేమాన్ గ్రామంలో శ్రీ సార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం శనిత్రయోదశి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ వి.గోపాల్ రావు, ప్రధాన అర్చకులు గవ్వమటం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. శనేశ్వర స్వామివారికి తిల తైల అభిషేక పూజలు శనివారం తెల్లవారుజామున 5గం.ల నుండి ప్రదోషకాలం రాత్రి 8 గం.ల వరకు వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్రోచ్ఛరణాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మసూత్రం గల పరమశివునికి విశేషంగా రుద్రాభిషేకం, అభిషేకం,అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు జన్మరిత్యా, గోచార రీత్యా మీనరాశి నుండి మేషరాశి వరకు స్వామివారి కృప కటాక్షము పొందుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనైశ్చరస్వామి వారికి ప్రత్యేక తిల తైలా అభిషేక పూజలు చేయాలని తెలిపారు. కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయనట్లు ఆలయ కమిటీ తెలిపింది.

## ఘనంగా కామ్రేడ్ మావో జయంతి వేడుకలు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ కార్యాలయంలో కామ్రేడ్ మావో 131 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ చైనాలో మావో కార్మికుల కోసం శ్రామికుల కోసం రైతుల కోసం పీడిత ప్రజల కోసం పోరాటం చేసి విప్లవం తేవటం జరిగింది అన్నారు. కారల్ మార్క్స్ లెనిన్ విధానాన్ని అనుసరిస్తూ పీడిత ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు. దేశంలో కుల మతాలు లేని సమసమాజాన్ని నిర్మించాలన్నారు అన్నారు. కార్మికుల హక్కుల సాధనకై అలుపెరుగని పోరాటం చేసిన మావో విధానాన్ని నాటి కార్మిక లోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.నాయకులు ప్రశాంత్, వెంకట్ రాములు, హాజీమలంగ్, అరుణోదయ, జిల్లా అధ్యక్షులు రాములు, లాలు ప్రసాద్, దాము శేఖర్, మహమ్మద్ గౌస్,రాజు తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఖదీయాన్ బయలుదేరిన అహమ్మదీయులు

**చిన్నచింతకుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ఖాదియాన్‌లో నిర్వహిస్తున్న జల్సా సలానా 2024 వార్షిక సదస్సుకుగాను మండల కేంద్రం నుంచి 30 మంది అహమ్మదీయ ముస్లింలు బయలుదేరి వెళ్లినట్లు అహమ్మదీయ ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షులు వజీర్ బాబు తెలిపారు. ఈ వార్షిక సదస్సులు మూడు రోజులపాటు కొనసాగుతాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అహమ్మదీయ ముస్లింలను ఒకే వేదిక పైకి తీసుకురావడమే కాకుండా వారికి ఆధ్యాత్మిక శిక్షణ, సామాజిక అవగాహన మరియు మానవ సేవ సంబంధించిన ప్రేరణ తీసుకరావడమే ప్రధాన అంశమని ఆయన తెలిపారు. జల్సా సలానా 1891 లో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖదీయానాలో ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ వార్షిక సదస్సు కొనసాగింపులో భాగంగా హజ్రత్ మీర్జా మస్రూర్ అహ్మద్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగాలను వినిపిస్తారని ఆయన తెలిపారు. ఈ జల్సా ద్వారా శాంతి, సోదరభావం, మతపరమైన సంస్కారాలు, సమాజ సేవ వంటి అంశాలు చర్చిస్తారన్నారు. వివిధ దేశాల నుంచి మత పెద్దలు, జ్ఞాన సారంగతులు, సమాజసేవ చేసే ప్రముఖులు వారి సందేశాలను ఈ సదస్సులో వినిపిస్తారన్నారు. మండల కేంద్రం నుంచి అహమ్మదీయ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు అతవుల్ వధూద్, జిల్లా సభ్యులు అన్వర్ అహ్మద్, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ వహీద్, నేమత్ తదితరులు బయలుదేరినట్లు ఆయన తెలిపారు.

## బిసి పొలిటికల్ జెఏసి
## వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా తిరుపతయ్య యాదవ్

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 26 ప్రభాతవార్త :** బిసి పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపత య్యయాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న రాచాల

## రాజకీయ ముఖ చిత్రం క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తకోట డిసెంబరు 26 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా రాజకీయ ముఖచిత్రం నూతన సవత్సర 2025 క్యాలెండర్ ను మున్సిపల్ ఛైర్పర్సన్ పొగాకు సుఖేషిణి విశ్వేశ్వర్ నివాసంలో కొత్తకోట మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని రాజకీయ ముఖచిత్రం క్యాలెండర్ ను తయారు చేయిస్తున్న వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్య వేదిక కన్వీనర్ సతీష్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, వనపర్తి జిల్లా మాదిగ జేఏసి అధ్యక్షులు కిరణ్ మాదిగ, సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ కు చెందిన అఖిలేష్, బాల్రాం, టెంకాయల శాంతన్న అఖిలపక్ష ఐక్య వేదిక నాయకులు యాదయ్య, నర్సింహా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రావులను కలిసిన నాయకులు



**కొత్తకోట డిసెంబరు 26 ప్రభాతవార్త :** వనపర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని కొత్తకోటలో కానా యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తకోటలో శ్రీ కృష్ణ ఆలయా సందర్శనలో భాగంగా కానాయపల్లి నాయకులు కలిసి గ్రామ విషయాలను చర్చించారు. కానాయపల్లి స్టేజి దగ్గర ఆర్చి ఏర్పాటు చేయాలనీ మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డిని గ్రామ నాయకులు కోరారు. పునరావాస గ్రామం కదా భవిష్యత్తులో ఊరు కాళీ చేసే అవసరం ఉంటది ఊళ్లోకి వెళ్లే దారి మూసే అవకాశం ఉండొచ్చు కాబట్టి గ్రామస్తులు అందరు చర్చించండి ఒకవేళ ఆర్చి అవసరమైతే కచ్చితంగా ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య సాగర్, మాజీ ఉప సర్పంచ్ గోకరయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు హోటల్ రాజు, మాజీ వార్డు సభ్యులు సాయిలు, కుర్మయ్య, ధనుష్, రవీందర్ గౌడ్, వెంకట్ కుమార్, బిఆరెస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, రమేష్ రెడ్డి, భాస్కర్ చారీ, ఉప్పరి శ్రీను, వాకిటి శ్రీను, ఇశ్రాయిల్, ప్రభుదాస్, బాబు, డీకే లక్ష్మయ్య, కొత్త నర్సింహా, బక్క గోవర్ధన్, దారమోని మొగులయ్య, గాలేన్న, మేస్త్రి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకే సత్యశోధన యాత్ర

### రిటైర్డ్ డీఈవో డా.శివార్చక విజయ్‌కుమార్

**బిజినపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** భావితరాల యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకే బాపుబాటలో సత్యశోధన పాదయాత్ర చేపట్టినట్లు రిటైర్డ్ డీఈవో డా. శివార్చక విజయ్‌కుమార్ తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 100 రోజుల్లో 1000 కిలో మీటర్ల పాదయాత్ర లక్ష్యంతో చేపట్టిన పాదయాత్ర గురువారం బిజినేపల్లికి చేరింది. ఈ పాదయాత్రలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జి.వి.రామకృష్ణ, గాంధీ స్మారక నిధి ప్రతినిధి జి.మురళీధర్ రావు, జ్ఞాన వికాస భారతి వ్యవస్థాపకులు బ్రహ్మచారులకు పాలెంలో ఘన స్వాగతం పలికారు. డా. విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేటి యువత,విద్యార్థులకు ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం, మత్తు మందుల వాడకాలను నివారించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వదేశీ వైద్యాన్ని ఆదరించి, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి కి పాటుపడనట్లు వివరించారు. యోగా, పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, నైతిక ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయడం లక్ష్యమన్నారు. ప్రకృతి పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడుకుంటూ, పని సంస్కృతిని పెంపొందిస్తామన్నారు, సత్యం, అహింస పునాదులుగా సమసమాజాన్ని స్థాపించడానికి సత్యశోధన యాత్ర లక్ష్యం అని పేర్కొన్నారు. బిజినపల్లి ,పాలెం గ్రామాల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజినపల్లి కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో విద్యార్థుల నుద్దేశించి విశ్రాంత డిఈఓ డా. శివార్చక విజయ్ కుమార్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలే మనకు మన జాతికి యావత్ ప్రపంచానికి శరణ్యమన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద, డా. బి.ఆర్.అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులు చదవాలని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనంను పెంపొందించు కోవాలని కోరారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి డా.గోపాల్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, గంధం వెంకటేష్, శివకుమార్, బాలరాజు, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, శివ గణేష్, చంద్రశేఖర్, జగదీష్, నాగిరెడ్డి,రామకృష్ణ, మురళీధర్, శివ, సొప్పరి బాలస్వామి, ఐల రవీందర్ రెడ్డి, జగదీష్, స్టార్ రాజు , కిజర్ , ఉషన్న తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లిలో గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న విజయ్‌కుమార్



పాలెంలో సత్యశోధన పాదయాత్ర స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

**గద్వాల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు సిఎం కప్ పోటీలు జరుగనున్నాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సిఎం కప్ ఏర్పాట్లను పూర్తి చేస్తుంది. తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో, పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ ను నిర్వహిస్తుంది. 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటి సారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి,జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణంలో ప్రభుత్వం నిర్వహించబోతున్నది. ఇందులో దాదాపు రెండు లక్షల మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం, క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం, రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోందన్నారు.ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కపోటీలో మరో ప్రత్యేకత ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.



సిఎం కప్ కోసం ముస్తాబైనా క్రీడామైదానాలు

## జనని హాస్పిటల్‌ను
## సందర్శించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



చిన్నారెడ్డిని సన్మానిస్తున్న హాస్పిటల్ యాజమాన్యం

**పెబ్బేరు డిసెంబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన జనని హాస్పిటల్ గర్భిణీ స్త్రీ, చిన్నపిల్లల ప్రత్యేక వైద్యశాలను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సందర్శించి హాస్పటల్ ప్రత్యేకతలను డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు తల్లిదండ్రుల తర్వాత మళ్లీ పునర్జీవం పోసి ప్రాణాలను బ్రతికించే డాక్టర్లే తల్లిదండ్రులని బాధ్యతయుతంగా ప్రజలపై ప్రేమానురాగాలతో వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ జయచంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరామ్ యాదవ్, సుబ్బయ్య గుప్త, కాశిరెడ్డి, మస్తాన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా మాత్రమే

**ఆత్మకూరు డిసెంబరు 26 ప్రభాతవార్త :** సమాజంలో అణగారిన పేద వర్గాలకు అండగా నిలిచేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు రాబర్ట్ అన్నారు గురువారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో ఆపదలో ఆదుకునేందుకు ఎర్రజెండా మాత్రమే అగ్ర భాగాన నిలుస్తుందని ఆయన అన్నారు బూర్జో పార్టీలకు చెందిన నాయకులు పేదలను కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకొని తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు గడచిన వందసంవత్సరాలుగా సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత ఒక్క సిపిఐ పార్టీకి మాత్రమే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకే ఒక ఎమ్మెల్యే సిపిఐ పార్టీ తరఫున విజయం సాధించినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా పేదల తరఫున పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కుల సాధన కోసం అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండన్న ,సత్యన్నా ,మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ ,వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ తర్వాత మాట్లాడుతున్న రాబర్ట్

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**మక్తల్,డిసెంబర్26 ప్రభాతవార్త:** ఇటీవల సంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో జిల్లాకు చెందిన కౌసల్య, జగదీష్ , దుర్గ అసమాన క్రీడా ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. వీరు ఈ నెల 27 నుండి 31 వరకు కలకత్తాలో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన కౌసల్య, జగదీష్ ,దుర్గాల ను, అందుకు కృషి చేసిన పిడి, పిఈటిలు శ్రీలత, పుష్పలత, రమేష్ కుమారులను రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు, కార్యదర్శి సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు అభినందించారు.



## మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డిని కలిసిన న్యాయవాదులు

**గద్వాల,డిసెంబరు 26 ప్రభాతవార్త:**మాజీ మంత్రి డీకే సమరసింహరెడ్డి మాట్లాడుతూ నేను ఈ ప్రాంతానికి ముందు చూపుతో గద్వాల పట్టణము నుండి ఊరు బయటకు జూరాల ప్రాజెక్టు, నెట్టం పాడు ప్రాజెక్టు, న్యూబస్టాండ్ కానీ,కోటాలో నుండి ఇప్పుడు ఉన్న కోర్టుబిల్డింగ్‌ని,తహాశీల్దార్,ట్రజరీ,ఆర్డీఓ కార్యాలయాలు,టెలిఫోన్ ఎక్స్చేంజిగాని,పీజేబీ క్వాటర్స్,దాన ప్రాక్టరీ, 10పోలీస్ బేటాలియన్, బీచుపల్లి ఆయిల్ మిల్లు ముందు చూపుతో పాత పట్టనం నుండి బయటకు తెచ్చి కొత్త పట్టనాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చాలా విషయాలలో అన్ని దూర దృష్టితో ఆనాడు స్థలం సేకరించడం జరిగిందన్నారు.ఆనాడు ఆలా చేయడంవల్ల ఈరోజు గద్వాల జిల్లాకు నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల నిర్మాణానికి కావాల్సిన స్థలం ఉన్నందున జిల్లా ఏర్పాటుకు సులువు అయినది అన్నారు. అదేవిధంగా గద్వాల న్యాయవాదులు కూడా ముందు చూపుతో చుడాలని నేను ఎవరికీ వ్యతిరేకం కాదని అని డీకే సమరసింహారెడ్డి అన్నారు. ఇప్పుడు ఎర్రవల్లి వరకు అభివృద్ధి జరిగే అవకాశం ఉన్నదన్నారు. అందుకొరకు అందరు న్యాయవాదులు ముందు చూపుతో ఆలోచించాలని అతనిని కలిసిన న్యాయ వాదులకు సూచనలు చేశారు. గద్వాల బార్ అసోసియేషన్ కార్యదర్శి కొండాపురం షఫీ ఉల్లా ,మనోహర్, పూజారి శ్రీధర్, దేవేందర్,లక్ష్మన్ స్వామి, కృష్ణా రెడ్డి, ఆనంద్‌లు మాజీ మంత్రిని కలిశారు.



సమర సింహా రెడ్డిని కలిసిన గద్వాల సీనియర్ న్యాయవాదులు

## మక్తల్ రెవిన్యూ డివిజన్ కోసం వినతి



**మక్తల్ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మక్తల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మక్తల్ అఖిలపక్ష అధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా. వాకిటి శ్రీహరి,అఖిల పక్ష నేతలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్‌కు అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్న సందర్భంలో మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ అంశంలో ప్రభుత్వానికీ సానుకూలంగా నివేదిక పంపాలని అఖిలపక్షం అధ్వర్యంలో ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య వివిధ మండల పార్టీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే ఎర్ర జెండాకు ప్రజలు అండగా ఉండాలి

**అమరచింత డిసెంబరు 26 ప్రభాతవార్త :** పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే పార్టీ ఎర్రజెండా పార్టీ అని ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉండాలని సిపిఐ మండల కార్యదర్శి, అబ్రహం సిపిఐ పట్టణ కార్యదర్శి, భాస్కర్ కోరారు. భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతా జయంతి సందర్భంగా గురువారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఐ జండా కట్ట దగ్గర సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కమ్యూనిస్టు పోరాటాలకు మద్దతిస్తున్న ప్రజలకు విప్లవ అభినందనలు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 10లక్షల ఎకరాల భూమి పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కి ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసిన ఇప్పటివరకు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిచో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనకి సిద్ధమ వుతామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ,సిపిఐ నాయకులు శ్యాంసుందర్ ,మోష ,రఘు ,సౌలు ,ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నా సిపిఐ శ్రేణులు

## శ్రీ కృష్ణ విగ్రహానికి విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న సభ్యులు

**కొత్తకోట డిసెంబరు 26 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో అత్యంత సుందరంగా నూతన హంగులతో నిర్మాణమవుతున్న శ్రీ కృష్ణ ఆలయంలో కొలువు తీరానున్న శ్రీ కృష్ణ విగ్రహానికి ఆలయ కమిటీ సభ్యులు విరాళాల సేకరణ కార్యక్రమం గురువారం కొత్తకోటలో ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పట్టణంలో ఉన్న వ్యాపార సముదాయంలో విరాళాలు సేకరించారు. శ్రీ కృష్ణ విగ్రహ ఏర్పాటులో అందరు భాగస్వామ్యం కావాలనే ఆకాంక్షతో కమిటీ సభ్యుల తీర్మానం మేరకు విరాళాల సేకరణ చేపట్టినట్లు కమిటీ అధ్యక్షులు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీసీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి, కిషన్‌నాయక్, డీలర్ శ్రీనివాస్ రెడ్డి, తిమ్మన్న యాదవ్, సత్యం యాదవ్,పెంటన్నయాదవ్,సాయిలు యాదవ్,రాము లుయాదవ్, తిమ్మన్న యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల సాధన కొరకు నిరవధిక సమ్మె

**గద్వాల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెలో గురువారం వినూత్న కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు స్మృతి వనం దగ్గర రోడ్డుమీద పొరకలు చేత పట్టుకొని రాజీవ్ మార్గ్ రోడ్డును పొరకలతో ఊడిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. మా యొక్క డిమాండ్స్ నెరవేరాలని నిరసన తెలపడం జరిగింది. మాజీ ఎంఈఓ స్వామి మాట్లాడుతూ సమ్మెకు కావలసినటువంటి సూచన సలహాలు ఇచ్చారు. అందులో ముఖ్యమైనవి ర్యాలీలు సోషల్ మీడియాను ఏ విధంగా ఉపయోగించాలో సూచించారు.ఉద్యమాన్ని ఏవిధంగా చేయాలి,రాజకీయ నాయకుల దృష్టిలో ఏవిధంగా పడాలి ,నాయకులకు , లీడర్లకు ఉద్యమ సంఘాల వాళ్ళకి ఏ విధంగా మీ సమస్యను తీసుకెళ్లి సమస్యను తీర్చే విధంగా మంచి సూచనలను సలహాలు ఇచ్చారు. అన్ని సంఘాల ఉపాధ్యాయులు తమ యొక్క డిమాండ్స్ ఏ విధంగా నెరవేర్చుకున్నారు,ఎట్లా పోతే నెరవేరుతాయి అనే సూచనలు సలహాలు ఇచ్చారు. గద్వాల జిల్లాలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రాథమికపాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు, మా సమ్మెకు మద్దతు తెలపడం జరిగిందిన్నారు. అదేవిధంగా అన్ని కేజీబీవీల నుండి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు,యూఆర్,స్పెషల్‌ఆఫీసర్ శేషన్నగ, సి.ఆర్.టి.లు. పీజీసీఆర్టీలు,నాన్‌టీచింగ్ స్టాఫ్ కూడా ఈసమ్మెలో పాల్గొనడం జరిగింది.డీపీఓవింగ్ అధ్యక్షుడు డిఎల్ఎంటి అధ్యక్షులు బి రామాంజనేయులు,మిస్‌వింగ్ అధ్యక్షుడు శ్రీధర్,సీసీఓ వింగుఅధ్యక్షుడు ఆల్తాఫ్,సీఆర్పీవింగ్ అధ్యక్షుడు ఎంఎ సమీ,ఐఈఆర్పి వింగ్ అధ్యక్షుడు మురళి,పిటిఐవింగ్ అధ్యక్షుడు రాజేందర్ రోజువారిగ వీరు పాల్గొంటున్నారు. అదేవిధంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు హుషనప్ప ,జేఏసీ ప్రధాన కార్యదర్శి గోపాల్ ,కేజీబీవీ మహిళా అధ్యక్షురాలు ఎస్పీ ప్రణిత, సమగ్ర శిక్ష లోని అన్ని వింగుల అధ్యక్షులు పాల్గొని గురువారం నిరవధిక సమ్మెను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డిగా హామీ మేరకు సమగ్ర శిక్షఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలి అప్పటి వరకు పే స్కేల్ అమలు కల్పించాలన్నారు.



రోడ్డును ఊడుస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

## సబ్సిడీ పథకాలు ఈ ప్రాంతానికి అందించాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలు ఈ ప్రాంతంలో రైతులకు అందడం లేదని అందించే విధంగా చూడాలని కోరుతూ గురువారం జిల్లా పర్యటనలో భాగంగా నారాయణపేటకు వచ్చిన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కు భారతీయ సామ్సంగ్ జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా తెలంగాణలో కర్ణాటక సరిహద్దులో ఉన్నందున ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఈ ప్రాంత రైతులుఉపాధి లేక వలస పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఈ ప్రాంతంలో అమలు కావడం లేదని వాపోయారు. ముఖ్యంగా రైతులు ఆరుగాలం పండించిన పంటకు ఫసల్ బీమా యోజన అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరణ పనిముట్లు సబ్సిడీపై ట్రాక్టర్లు. కిసాన్ క్రెడిట్ కార్డులు. డైరీ ఫామ్‌లు, పిఎంఈజిపి రుణ సదుపాయము. ఈ ప్రాంతానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కావాలన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా 69 జీవో అమలుచేసి సాగునీరు అందించాలన్నారు. వివిధ బ్యాంకులో కేంద్రంఅనుసరించిన బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిఈప్రాంత వాసులకు న్యాయం చేయాలన్నారు.

## కోయిల్ సాగర్‌కు కృష్ణా జలాలు

**దేవరకద్ర, డిసెంబరు 26 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్‌కు జూరాల నుండి కృష్ణా జలాల రాక గురువారం ప్రారంభమైంది. ప్రాజెక్టుల్లో ప్రస్తుతం నీటిమట్టం 32 ఫీట్లు ఉంది. కృష్ణ జలాల రాకతో నీటిమట్టం క్రమేపి పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి సరఫరా కొనసాగుతోంది. ఈనెల 26న ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నీటి సరఫరాను ప్రారంభించారు.

## మర్రి జనార్ధన్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే యెన్నం


జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి గారు ఇటీవలే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గురువారం తిమ్మాజిపేట మండలంలోని నేరళ్ళ పల్లి గ్రామంలోని మర్రి జనార్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్ళి జంగిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మర్రి జనార్దన్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే గారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేం దర్‌రెడ్డి, పెద్ద విజయ్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథంను పరామర్శించిన మాజీ మంత్రులు


నిమ్స్ ఆస్పత్రిలో మాజీ ఎంపీ మంద జగన్నాథంను పరామర్శిస్తున్న మాజీ మంత్రులు

**ఇటిక్యాల, డిసెంబరు26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మాజీ సభ్యులు మంద జగ న్నాథం అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా గురువారం మాజీ మంత్రులు హరీష రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే వివేకానంద, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులకు ఆయన కుమారుడు మంద శ్రీనాథ్‌కు వారు ధైర్యం చెప్పారు. అదేవిధంగా స్థానిక పెంట్లవెల్లి మండ లానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జోగుల రవి, వెంకటేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి తదితరులు ఆసుపత్రికి వెళ్లి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీ మంద జగన్నాథంను వారు పరామర్శించారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన ఆలేరు గ్రామానికి చెందిన రాములమ్మ మృత దేహాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి సంఘటన వివరాలను కుటుం బ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఆసుపత్రిలో చేర్పించిన సకాలంలో వైద్యం అందించకపోవడం వల్లే భార్య మృతి చెందిందని, మృతురాలి భర్త ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఇలాంటి సంఘటనలు నియోజకవర్గంలో పునరావృతం కాకుండాచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు కూడా సేవా దృక్పథంతో పేద రోగులకు కూడా సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ప్రత్యేక గ్రామపంచాయతీగానే బలిజపల్లి గ్రామం

- బలిజపల్లి గ్రామ ప్రజల అభిష్టమే తుది నిర్ణయం
- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన మాజీ జెడ్పిటిసి రమేష్‌గౌడ్

**వనపర్తి టౌన్ డిసెంబరు26 ప్రభాతవార్త:** జంగమాయపల్లి బలిజపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యేకు మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బలిజపల్లి జంగమయ్యపల్లి జంట గ్రామాలను ఒకటి చేస్తూ మేజర్ గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రభోజల్స్ కు బలిజపల్లి గ్రామ ప్రజలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రజాబిష్టం మేరకే బలిజపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగానే ఉంచుతూ జంగమాయపల్లి బలిజపల్లి జంటల గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలను గౌరవిస్తుందని గ్రామస్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ పనులు వెంటనే చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

నిరుద్యోగులు అందరూ ఇతర పట్టణాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారు. అలాగే విద్య వైద్య రంగాలలో ఇక్కడి ప్రజలకు క్లిష్టమైన ఆరోగ్య సమస్యలు వస్తే హైదరాబాద్ లాంటి పట్టణానికి వెళ్లి వైద్యం తీసుకునే దుస్థితి ఉందన్నారు. నిరుపేదలైతే డబ్బులు ఖర్చు పెట్టుకోలేక ప్రాణాలు పోగొట్టుకున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జిల్లాలో ఉన్నత విద్యాభ్యాసం చేయుటకు ఎటువంటి కళాశాలలేక ఇతర ప్రాంతాలకుచదువుకోవడానికి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. కొంతమంది విద్యార్థులు చదువుకోలేక అర్థాంతరంగా చదువులు ముగించుకొని కార్మికులుగా మారుతున్న దుస్థితి ఉందన్నారు. జిల్లాలో ప్రధాన రహదారి అయినటువంటి 160 జాతీయ రహదారికి అనుబంధంగా ఉన్న మరికల్ యాదగిరి వరకు నాలుగు లైన్ల రంతర రాష్ట్ర రహదారికీ నోచుకోలేదని అన్నారు. జిల్లాకు ప్రత్యేకమైన రాయితీలిచి పరిశ్రమలు నెలకొల్పి ఇక్కడ యువతకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని అన్నారు. కేంద్ర విద్యాలయాలైన నవోదయ సైనిక పాఠశాలలు మంజూరు చేయాలని కోరారు. ప్రధానంగా జిల్లాలో పప్పుధాన్యాలు చిరుధాన్యాల అభివృద్ధికి పరిశ్రమలు మరియు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయుట అవసరమని అన్నారు. జిల్లా కేంద్రం అభివృద్ధికి ప్రత్యేకంగా 500కోట్లు కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గోపాల్ (సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు)తోపాటు తదితరులు ఉన్నారు.

## స్థానికంలో పెరుగుతున్న పోటీలు

మొదటి పేజీ తరువాయి భాగం..

అధిష్టానంతో పాటు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆశీర్వాదం పొందినట్లు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఎంపిపి పదవీకాలం పూర్తి చేసుకుని, అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీలో చోటు దక్కించుకునేందుకు పయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే పార్టీ నుంచి భూత్పూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ పదవి కోసం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పదవి కోసం లిక్కి నవీన్‌గౌడ్ తన అభ్యర్థిత్వాన్ని, పేరును ఇంచుమించు ఖరారు చేసుకున్నట్లు కూడా విశ్వసనీయ సమాచారం. ఇక ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి జిల్లా పరిషత్ స్థానానికి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ గురిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ దిశగా బస్వరాజ్‌గౌడ్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇక ఎంపిపి ఎస్సీ రిజర్వు అయితే బీఆర్ఎస్ నుంచి ఎస్టీ నాయకులు రాము రాథోడ్, భట్టుపల్లి మాజీ సర్పంచి అంజనేయులు నాయక్, గోపాల్ నాయక్‌లు ప్రధానంగా పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీటీసీల కోసం బీఆర్ఎస్ నాయకులు, మాజీలు ప్రధానంగా పోటీలో ఉన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు నాలుగైదుగురు ప్రధానంగా పోటీ పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## నేడు దేవరకద్రలో అయ్యప్ప స్వాముల ఇరుముడి ధారణ

**దేవరకద్ర, డిసెంబరు 26 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు ఇరుముడి ధారణపూజ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా దాదాపు 50మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి ధారణ చేసి శబరిమలకు బయలుదేరి వెళ్ళనున్నారు. గురుస్వాములు కరణంరాజు, నారీకేళి గురుస్వామి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

- పర్యావరణ కాలుష్యం, స్థానికులకు ఉపాధి కరువు
- స్నేహ చికెన్ పరిశ్రమ దుర్మార్గాలపై విచారణ జరపాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్


స్థానికులతో కలిసి మాట్లాడుతున్న రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి టౌన్ డిసెంబరు 26 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ వాయు కాలుష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పెద్ద మందడి మండలం వెల్టూర్ గ్రామ స్థానిక రైతుల సమావేశంలో రాచాల మాట్లాడుతూ మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహ చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని, చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకుందన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని ఫిర్యాదు చేస్తే అధికారులు సర్వే నిర్వహించి రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని స్నేహ చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి ఫిబ్రవరి 28,2024 న నోటీసులు జారీ చేశారన్నారు. నోటీసులు జారీ చేసి 10నెలలు గడుస్తున్నా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. స్నేహ చికెన్ కంపెనీ భీమా రెండోదశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉన్నప్పటికి స్నేహ కంపెనీ దౌర్జన్యంగా అధికంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగునీటికి నీరు లేకప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి డెడ్ స్టోరేజీలో కూడా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసి వేయాలన్నారు. పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్‌ను అందరికి అమ్ముకుంటున్నయాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకేకులం వారికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రమేష్‌సాగర్, చాకలి రమేష్, అంజన్నయాదవ్, మహేందర్ నాయుడు, మ్యాదరి రాజు, దేవర శివ, కుర్వ నరసింహ, శాఖ కొండన్న, గండి చంద్రయ్య, మూలమల్ల రాములు, రాజేష్, బోయ వినయ్, బోయ దాసు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలి

- ప్రముఖ కవి, గాయకుడు కాకం అంజన్న


మాట్లాడుతున్న కవి, గాయకుడు ఆంజనేయులు

**కొల్లాపూర్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కొల్లాపూర్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న అమరగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం గుర్తించాలని ఆ ప్రాంతాన్ని తగువిధంగా అభివృద్ధి పరచాలని ప్రముఖ కవి, గాయకుడు కాకం అంజన్న ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఒకరోజు విజ్ఞానయాత్రలో భాగంగా లిటిల్ స్టార్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు బుధవారం అమరగిరి ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాకం అంజన్న మాట్లాడుతూ నల్లమల కొండలు కొల్లాపూర్ పట్టణానికి పెట్టని కోటలాంటివని, దట్టమైన అడవితో పర్యాటకులని అలరింపజేసే అందాలతో కనువిందు చేస్తున్నాయని అన్నారు. కృష్ణానది అలలపై ఆటఆడుతూఇల్లు ఇదుపు మరిచి పోయే విధంగా ఆనందంగా గడపవచ్చునని అన్నారు. కొల్లాపూర్ మీదుగా జాతీయ రహదారి రావడం చాలా సంతోషదాయకమని, అందుకు కృషి చేసిన ప్రభుత్వాలకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన జూపల్లి కృష్ణారావు పర్యాటకశాఖ తీసుకోవడం చాలా సంతోషకరమని ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అమరగిరి ప్రాంతానికి చెందిన యువకుడు భరత్ యాదవ్ మాట్లాడుతూ. సోమశిల తో పాటుగా దట్టమైన అడవి అందమైన కొండలు కలిగిన అమరగిరి ప్రాంతాన్ని కూడా పర్యాటక కేంద్రంగా ప్రకటించి అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

- మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల


కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ పూజలో పాల్గొన్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**కొత్తకోట డిసెంబరు26 ప్రభాతవార్త:** కొత్తకోట మండలంలోని సరిహద్దులో అత్యాధునిక, అతి సుందరంగా ముస్తాబౌతున్న శ్రీ కృష్ణ దేవాలయ అభివృద్ధికి నావంతు సహకారం తప్పకుండ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోటలో శ్రీ కృష్ణ ఆలయాన్ని అయన సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ కమిటీ సభ్యులతో కాసేపు ముచ్చటించి ఆలయ అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడిని శాలువాతో రావుల సన్మానించారు. విరాళాల సేకరణలో బేదాభిప్రాయాలు లేకుండాఅందరు కలిసి మెలిసి ఆలయ అభివృద్ధికి పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, కానాయపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య సాగర్, మాజీ ఉప సర్పంచ్ గోకరయ్య, కిషన్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు సత్యం యాదవ్, రాములు యాదవ్, సాయిలుయాదవ్, పెంటన్న యాదవ్, తిమ్మన్న యాదవ్, సాయిలుయాదవ్, బండలయ్య యాదవ్, మన్యంయాదవ్, యాదగిరి, నాయకులు హోటల్‌రాజు, సాయిలు, కుర్మయ్య, ఇశ్రాయిల్, రమేష్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, నర్సింహా, గోవర్ధన్, శ్రీను, బాబు, గాలేన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐది కీలక పాత్ర

- సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు



పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

**వనపర్తి టౌన్ డిసెంబరు26 ప్రభాతవార్త:** దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ కీలక భూమిక పోషించిందని, పుట్టి 100వ ఏడాదిలో అడుగు పెట్టిన నేపథ్యంలో చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని సిపిఐ జిల్లాకార్యదర్శి కే విజయరాములు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణం సిపిఐ కార్యాలయంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసు వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, గోపాలకృష్ణ, శ్రీహరి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చింది సిపిఐ మాత్రమేనన్నారు. సిపిఐని లేకుండాచేయాలని సిపిఐ పై మూడు కుట్ర కేసులు పెట్టారని, వాటిని ఛేదించుకొని ప్రజల పక్షాన అలుపెరుగని ఉద్యమాలు నడిపిందన్నారు. కార్మికులు కర్షకులు బడుగు బలహీన మైనార్టీ వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు నడిపిందన్నారు. దేశంలో సిపిఐ పాల్గొనని ఉద్యమాలు లేవన్నారు. తెలంగాణ ప్రాంతంలో సిపిఐ సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంచరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖిత దిగిందన్నారు. నిజాం సర్కార్ మెడలు వంచేందుకు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి నుంచి ప్రజల విముక్తి కోసం పోరాటం నడిపిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ మడమ తిప్పని పోరాటం చేసిందని, ప్రత్యేక రాష్ట్రం కావాలని జాతీయ పార్టీ తీర్మానం చేసిందన్నారు. సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 కు 100 వ ఏడులోకి అడుగుపెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో పార్టీ ఉన్న, లేని గ్రామాల్లో సిపిఐ పోరాటాల చరిత్రను వచ్చే డిసెంబర్ 26 వరకు ఏడాది పాటు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ పిలుపునిచ్చిందన్నారు. నల్లగొండలో ఈ డిసెంబర్ 30వ తేదీన 100వ సంవత్సరం సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, చంద్రయ్య, రవీందర్, గోపాలకృష్ణ, శ్రీహరి, ఎత్తం మహేష్, శివ, భూమిక శిరీష చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

### మెమొంటో బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నాయకుడు పోతురాజు



క్రికెట్ పోటీలో గెలుపొందిన జట్టుకు మెమొంటోను అందజేస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** యువత క్రీడలలో ఆసక్తిని పెంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి తల్లి దండ్రులకు పేరు తీసుకురావాలని కాంగ్రెస్ నాయకుడు పోతురాజు సోమనాద్రి యువతకుసూచించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. గెలుపొందిన క్రికెట్ జట్టుకు మొదటి బహుమతి రూ.15వేల దాత కాంగ్రెస్ నాయకుడు పోతురాజు సోమనాద్రి, ద్వితీయ బహుమతి దాత కాశపోగు బీచుపల్లి రూ.10 వేలు క్రికెట్ కిట్టు దాత గట్టుబాబు అందించారు. క్రికెట్ పోటీల్లో గెలుపొందినజట్లకు బహుమతులను అలాగే మెమెంటోలను వారు అందజేశారు. ఈ సందర్భంగా పోతురాజు సోమనాద్రిని యువత సన్మానించారు. గ్రామంలోని యువతక్రీడపై ఆసక్తిని పెంచుకోవాలని గ్రామం ఆధ్వర్యంలో యువతకు అండగా ఉంటా మని కాంగ్రెస్ నాయకుడు పోతురాజు సోమనాద్రి యువతను కోరారు.

## దేవరకద్రను ఆధ్యాత్మికంగా దత్తత తీసుకున్న బిజ్వార్ పీఠాధిపతి

**దేవరకద్ర, డిసెంబరు 26 ప్రభాతవార్త :** దేవరకద్ర పట్టణాన్ని ఆధ్యాత్మికంగా దత్తత తీసుకుంటున్నట్లు బిజ్వార్ అంబాత్రాయ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ప్రకటించినట్లు స్థానిక నారీ కేళి గురుస్వామి మున్నూరు బాల్‌రాజ్ తెలిపారు. దేవరకద్రలో బుధవారం జరిగిన ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి బిజ్వార్ పీఠాధిపతి హాజరై తమ ప్రసంగంలో ఈ ప్రకటన చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో దేవరకద్ర పట్టణం ఆధ్యాత్మికంగా కొత్త పుంతలు తొక్కే అవకాశం ఉందని బాలరాజ్ గురుస్వామి అన్నారు.

## వికలాంగుల మండల కమిటీ ఎంపిక

**ఖిల్లాఘణపురం డిసెంబరు26 ప్రభాతవార్త:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ఆర్‌పిడి ఇండియా మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జనార్ధన్ తెలిపారు. అధ్యక్షులుగా ఎం.చంద్రాయుడు, మహిళా అధ్యక్షురాలుగా శాంతను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రనాయుడు శాంతాలు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మండల స్థాయి బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో వికలాంగుల కమిటీలను ఏర్పాటు చేసి వారికి ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ, యాదయ్య, లక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్ప్రింక్లర్లు పంపిణీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల రైతు లబ్ధిదారులకు మంజూరైన స్ప్రింక్లర్లను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిపారుదల స్ప్రింక్లర్లను, నివాస పారిశ్రామిక, వ్యవసాయ వినియోగానికి ఉపయోగించవచ్చు. తగినంత నీరు అందుబాటులో లేనిఅసమాన భూమిలో అదేవిధంగా ఇసుక మట్టిపై ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కావున రైతులు స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దయాదుల మధ్యన ఘర్షణ కేసు నమోదు చేసిన పోలీసులు

**ఖిల్లాఘణపురం డిసెంబరు26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముందరి తండాకు చెందిన నేనావత్ పాండు, నేనావత్ సోములాల మధ్యన ఇంతకుముందు పాత గొడవలు ఉండేవని ఈనెల 22వ తేదీన రాత్రి పది గంటల సమయంలో నేనావత్ పాండు కుటుంబ సభ్యులందరూ ఇంట్లో నిద్రిస్తుండగా వారి తండ్రి హరియా ఇంటి ముందు పడుకుని ఉన్నాడని నేనావత్ సోముల, హనుమంతు మేఘ్యా ముగ్గురు వచ్చి హరియాతో గొడవపడి బూతు మాటలు తిట్టి కర్రతో కొట్టారని హరియకు వీపు పైన చేతుల మీద గాయాలు అయ్యాయి. హరియా కుమారుడు నేనావత్ పాండు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ క్రీడలకు బయలుదేరిన నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు

**కల్వకుర్తి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ చాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు బయలుదేరి వెళ్లింది. ఈనెల 27 నుండి 30 వరకు జనగాం జిల్లాలో రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాలుర కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం కల్వకుర్తి క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు, ఆర్గనైజ్ సెక్రెటరీ రమేష్, మోహన్‌లాల్, ప్రకాష్, కబడ్డీ కోచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు శిష్యుల సమ్మేళనం



**వనపర్తి క్రైమ్ డిసెంబరు 26 ప్రభాతవార్త :** 2003, 2004 పదవ తరగతి బ్యాచ్‌జడ్.పి.హెచ్.ఎస్ మదనాపురంలో పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహిం చారు. వారికి విద్యా బుద్ధులు నేర్పినటువంటి గురువులను పిలిచి సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు కృష్ణారెడ్డి, కురుమూర్తి, సత్యనారాయణ, ఈశ్వరయ్య, పురుషోత్తం, గోపాల్, భాస్కర్, సునీత టీచర్, విజయ్, వెంకటయ్య సార్‌లు, విద్యార్థులలో మహమ్మద్‌గౌస్, ఎన్‌రాములు, బి రాజు, భాను ప్రకాష్, పిరవి, ఎర్రన్న, బాలరాజు, విజయకృష్ణ, మహేష్, పరమేశ్వరి, శ్రీలక్ష్మి, శిరీష, సౌజన్య, ఉమా, రాధిక హాజరయ్యారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మక్తల్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని గుర్లపల్లి సమీపంలోని వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 8 ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. రాత్రి వేళలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందడంతో తెల్లవారుజామున వాగు వద్ద తనిఖీలు చేపట్టగా ట్రాక్టర్లను గుర్తించడం జరిగిందన్నారు. తమ రాకను చూసి ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు పారిపోవడంతో వాటిని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## బీచుపల్లి ఆయిల్ మిల్లులో 300 బస్తాల వరి ధాన్యం చోరీ

- ఆయిల్ మిల్లును పరిశీలించిన సిఐ రవిబాబు

**ఇటిక్యాల, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి ఆయిల్ మిల్లులో రైతుల నుండి వరి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాలను 40కేజీల బ్యాగులతో ఒక్క లక్ష 50వేల సంచులతో నిల్వ చేసుకునేందుకు బీచుపల్లి విజయ ఆయిల్ మిల్లులో అధికారులు ఏర్పాటు చేశారు. సీఎంఆర్‌కు చెందినవరి ధాన్యం సంచులు కనిపించడం లేదని అందులో పనిచేస్తున్న గుమాస్త తిరుపతయ్య తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మాకు ఫోన్ చేసి గోదాం షటర్ తెరుచుకొని ఉందని అందాజ 300 బ్యాగుల వరి ధాన్యం కనిపించడం లేదని ఆ సంచులను గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారని ఫోన్ ద్వారా సమాచారం అందివ్వగా నేను అక్కడికి చేరుకొని గోదాంలోని బస్తాలను పరిశీలించగా 300 బస్తాలు కనిపించడం లేదని ఆయిల్ మిల్లులో సాయిగోపాల ఇండో టెక్ ప్లాంట్ ప్రొప్రైటర్ హరినాథ్ ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై అల్లంపూర్ సిఐ రవిబాబు గురువారం సాయంత్రం బీచుపల్లి ఆయిల్ మిల్లులోని గోదాంలో నిల్వ ఉంచిన వరి ధాన్యంబస్తాల చోరీకి గురైన ఘటనను స్థానిక ఎస్సై వెంకటేష్‌తో కలిసి పరిశీలిం చారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి దొంగలను పట్టుకుంటామని తెలిపారు.



# త్వరలో అవినీతిని బయటపెడతాం

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రజలసొమ్మును దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ చైర్మన్ చిట్టా త్వరలోనే బయటపెడుతామని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. పట్టణంలోని 14వవార్డు మచ్చవానికుంటలో గాలిపటం ఎగరవేస్తూ 14ఏళ్ల బాలుడు కుంటలో పడి చనిపోవడంతో బాధిత కుటుంబీకులకు సంతాపం తెలిపి రూ.5వేల ఆర్థికసహాయం గురువారం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్ధిపేట పట్టణంలోని పలుచెరువులు, కుంటలు గుర్రపుడెక్కతో నిండిపోయాయని తెలిపారు. గుర్రపుడెక్కను తొలిగించాల్సిన మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బతుకమ్మపండగ సమయంలో చెరువులను క్లీన్ చేయడానికి మున్సిపల్ నుంచి ప్రతియేటా లక్షల రూపాయాలు కేటాయిస్తున్నారు తప్ప, క్లీన్‌చేసిన దాఖలాలు లేవన్నారు. పనులు నిర్వహించకుండానే డబ్బులు కాజేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. చెరువులు క్లీన్ చేయకపోవడంతోనే అభంశుభం తెలియని బాలుడు గాలిపటం ఎగరవేస్తూ చెరువులో మునిగి చనిపోయాడని ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేదంటే మున్సిపల్ చైర్మన్ ఇళ్లతో పాటు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. సంఘటన విషయాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దామోదర రాజ నర్సింహ్మా, జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకెళ్తామన్నారు. చనిపోయిన బాలుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చనిపోయిన బాలుని కుటుంబీకులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. సమావేశంలో పార్టీ నాయకులు గ్యాదరి మధు, గయాజుద్దీన్, అనిల్, ఫయాజ్, కుమార్ తదితరులు ఉన్నారు.

## జనవరి 8నుండి ఆర్పిఎల్ క్రికెట్ టోర్నీ



సమావేశంలో మాట్లాడుతున్న బసన్నపల్లి మల్లేశం

**రామాయంపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జనవరి 8వ తేదీ నుండి బాలు జొన్నల రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం అవుతున్నట్లు నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి, ఉమామహేష్‌లు తెలిపారు. గురువారం స్థానిక కళాశాల మైదానంలో రామాయంపేట ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను, టోర్నీ స్పాన్సర్ బాలు జొన్నల చేతులమీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 8న ప్రారంభమవనున్న టోర్నీ, జనవరి 19న జరిగే ఫైనల్‌మ్యాచ్‌తో ముగుస్తుందన్నారు. 12 రోజులపాటు, 32 మ్యాచులు జరుగుతాయని వారు తెలిపారు. ఈక్రికెట్ టోర్నీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. లైవ్ టెలికాస్ట్‌తో పాటు, ఐపిఎల్ తరహాలో అన్నిహంగులతో టోర్నీ కొనసాగుతుందన్నారు.

ఈకార్యక్రమంలో క్రికెట్ టోర్నీ స్పాన్సర్ జొన్నల బాలు, ఆర్ఆర్ క్రికెట్‌టీం ఓనర్ రాంకీ, నవతేజ, నాంపల్లి, వికాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రామాయంపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకల్లో మంజీరా సేవాసమితి అధ్యక్షులు మెంగర్తి సుధాకర్ పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నిరుపేదలకు చీరలతోపాటు గత పది సంవత్స రాల నుండి ఉమ్మడిజిల్లాలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేశానని, ఇక ముందు కూడా పేదలకు తగినంత సహాయ సేవాకార్యక్రమాలు చేయడానికి వెనుకాడనని ఆయన పేర్కొన్నారు. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నిరుపేదలకు సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకువస్తే తన వంతు సహాయసహకారాలు అందించడంలో వెనుకాడనని, అదేవిధంగా లక్ష్మాపూర్ గ్రామంలో త్వరలో మంజీరా సేవాసమితి ఆధ్వర్యంలో మినీ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని, లైబ్రరీ ఏర్పాటుతో నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టులను నిలిపివేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**చిన్నకోడూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీయే టార్గెట్‌గా సిఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని..అక్రమ అరెస్టులతో భయపెడుతూ తెలంగాణను ఏలాలని చూస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాముని ఉమేష్‌చంద్ర, నాయకులు జంగిటి శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ భయపెట్టాలని చూస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. రాష్ట్రాన్ని నిండాముంచడానికే సిఎం రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని ఆరోపిం చారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ అరెస్టులను నిలిపివేయాలని లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, మహేష్, లింగం పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సిద్ధిపేట అలయన్స్ సేవాకార్యక్రమాలను గురువారం అలయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సి.బాలచంద్రన్ పరిశీలించారు. సిద్ధిపేట పట్టణంలోని వైశ్యభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఖాజీపూర్‌కు చెందిన నిరుపేద యువతి వివాహం నిమిత్తం స్నేహ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో దాతలు రాజు, శ్రీనివాస్, అంజనేయులు, శివకుమార్‌ల సహకారంతో పుస్తెలు, మెట్టెలు అందజేశారు. అలాగే ఝాన్సీ క్లబ్ సభ్యురాలు శోభారాణి పెళ్లిచీర, గాజులు, సాయిగాయత్రి క్లబ్ అధ్యక్షురాలు ప్రసన్న, మాధవి, ఉమాలు పెళ్లిసామగ్రిని అందజేశారు. అలాగే ఆంజనేయులు, రాజేంద్రప్రసాద్‌లు ఆర్థికసహాయం అందించారు. అనంతరం రాణి రుద్రమ క్లబ్‌ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాగవర్నర్ సి.హెచ్.బాల చంద్రం, మాజీ గవర్నర్లు వైకుంఠం, అంతయ్య, హైదారాబాద్, జగిత్యాల ఆలయన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వం గూడు మంజూరు చేస్తుంది



ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిర్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లిలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు ఇందిర్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు గూడు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అజ్జుయాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం, కారోబార్ తిమ్మాపురం శ్రీనివాస్, గాలిపల్లా యేసేఫ్, జెల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ మంజూరు పట్ల హర్షం




మాట్లాడుతున్న బిఎస్పి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** అక్కన్నపేట మండలానికి ఒక అంబులెన్సును మంజూరు చేయాలని డిమాండ్ చేయడం వల్లే నేడు ఈ ప్రాంతానికి అంబులెన్సు మంజూరైందని బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ డిమాండ్, ప్రజల ఆకాంక్ష మేరకు అక్కన్నపేట మండలానికి అంబులెన్స్ మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, వెంకటేష్, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా

**అక్కన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆహారభద్రత మిషన్ మొక్కజొన్నపథకంలో భాగంగా మండలంలోని రైతులకు మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలను సబ్సిడీపై అందించడం జరుగుతుందని, మొక్కజొన్న సాగు చేసుకోవాలనుకునే రైతులు 5కెజిల ప్యాకెట్‌కు రూ.875 చెల్లించాలన్నారు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్సు పత్రాలను రైతువేదికలలో అందజేసి పొందవచ్చని సూచించారు.

## వైభవంగా స్వాతీనక్షత్రోత్సవం



లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సిద్ధిపేట మండలపరిధిలోని పుల్లూరుబండ స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో స్వాతీనక్షత్ర ఉత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. నరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతినెల పుల్లూరు స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగా చార్య, పొడిచేటి రామకృష్ణమాచార్య, పొడిచేటి శ్రీనివాసాచార్యులు, కలకుంట్ల నచికేత, విజయ్‌కుమార్, ప్రద్యుమ్నుల ఆధ్వర్యంలో పంచా మృతాలతో నవకలశ అభిషేకం, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహహోమం వైభవంగా నిర్వహిం చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదవితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామనాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడిగా మంతెన రవీందర్

**కొండపాక, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ చేనేత ఐక్యవేదిక కొండ పాకమండల అధ్యక్షులుగా కొండపాకగ్రామానికి చెందిన మంతెన రవీందర్‌ను నియమిస్తూ ఆసంఘం జిల్లాఅధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ నియామకపత్రం అయనకు అందించారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి సమాజం అభివృద్ధికి, చేనేతపరిశ్రమ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

సిఐ పవన్‌కుమార్‌రెడ్డి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధనేరాలలో స్వాధీనం చేసుకున్న 2ద్విచక్ర వాహనాల వేలంపాట నేడు(శుక్రవారం) నిర్వహించడం జరుగుతుందని సిఐ పవన్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నిర్వహించబోయే ఈవేలం ఉదయం 11గంటలకు జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరుగుతుందని, ఆసక్తిగల వారు వేలంలో పాల్గొని వాహనాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన కార్యదర్శి



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న టిఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ రమణకుమార్

**మునిపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగంపల్లి గురుకుల పాఠశాలను టిఆర్ఈఐ కార్యదర్శి సిహెచ్ రమణకుమార్ గురువారం పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న డైరెక్టర్ రమణకుమార్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, లేదా అని ఆరాతీసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంచేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని డైరెక్టర్ సూచించారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పుష్పరథోత్సవం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** గజ్వేల్ పట్టణంలో శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం నుండి అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్పస్వామి పుష్పరథోత్సవ కార్యక్రమాన్ని గురువారం అయ్యప్పస్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పుష్పరథోత్సవ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు పెద్దసంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణ చేశారు. కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గజ్వేల్‌లో అయ్యప్పస్వామి పుష్పరథోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, బాలేష్, అయ్యప్ప దేవాలయకమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దుర్గం, బిఆర్ఎస్ నాయకుడు ఎన్‌సి.సంతోష్, బొగ్గుల సురేష్, గంగిశెట్టి రాజు, ఎల్లం రాజు, కల్లూరి అశోక్, నిఖిల్, పర్వద్ద సంతోష్, శ్రీను పాల్గొన్నారు.

## పోలీసు ఠాణాలో ఉమెన్ బర్రాక్



పోలీసు ఠాణాలో ఉమెన్ బర్రాక్‌ను ప్రారంభిస్తున్న డిఎస్‌పి

**సిర్గాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సిర్గాపూర్‌గ్రామంలోని పోలీసు ఠాణాలో గురువారం జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు డిఎస్‌పి వెంకట్‌రెడ్డి ఉమెన్ బర్రాక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, మహిళా పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో దళితసంఘాల నిరసన ర్యాలీ



అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దళితసంఘాల నాయకులు

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా దళితసంఘాలు గురువారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మాలమహానాడు, సమతాసైనిక్‌దళ్, దళితసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసనర్యాలీ నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు ర్యాలీగా పోలీసు ఠాణాకు చేరుకుని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ధరఖాస్తును అందచేశారు. భారతదేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని నాయకులు మండిపడ్డారు. దేశ ప్రజలకు బిజెపి క్షమాపణలు చెప్పాలని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్‌చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్, సమతాసైనిక్‌దళ్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ రాములు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మచ్చేందర్, శ్రీనివాస్, దన్‌రాజ్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ నాయకులు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు, ముస్లింసంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్లోళ్లచంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలపరిధిలోని బాదల్‌గామ గ్రామానికిచెందిన గడ్డమీది రాముగౌండ తనయుడి వివాహవేడుకల్లో గురువారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు బ్రహ్మనందంరెడ్డి, గుండేరావ్ పాటిల్, వినోద్, ప్రభు యాదవ్, బిరదర్ దత్తు, సంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదలకు భరోసా

మండల అధ్యక్షుడు లింగరావు

**కొండపాక, డిసెంబరు 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల సంక్షేమంకోసం పనిచేస్తుందని కాంగ్రెస్‌పార్టీ కొండపాక మండలాధ్యక్షుడు, మాజీసర్పంచ్ వాసరి లింగరావు అన్నారు. గురువారం దుద్దెడలో బసవరాజ్ పోచవ్వ రూ.60 వేలు, జక్కుల లక్ష్మికి రూ.13వేల విలువగల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు ఆపన్న హస్తంగా సిఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైద్యఖర్చుల కోసం పేదలు ఆర్థికంగా ఇబ్బ ందులుపడకుండా సిఎంఆర్ ఎఫ్ ఆదుకుంటుందని వివరించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదలపక్షపాతి అని, ఇందిరమ్మరాజ్యం అంటేనే నిరుపేదల ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి అనంతుల నరేందర్, గజ్వేల్ సుదర్శన్, మెర్గు ప్రభాస్, మాజీ సర్పంచ్ అరెపల్లి మహాదేవ్‌గౌడ్, కొమ్ము మల్లికార్జున్, పంజా చిరంజీవి, అఖిల్, శ్రీనివాస , ఇందిరమ్మ కమిటీసభ్యులు రాజు,కనకరావు, భాస్కర్, నరేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఏఎంసి చైర్మన్

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** గజ్వేల్‌మండలంలోని వివిధగ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2.40లక్షల చెక్కులను గురువారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అనారోగ్యకారణాలతో ఆసుపత్రుల్లో చికిత్సపొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు పెట్టుకున్న గజ్వేల్‌మండలం జాలిగామ గ్రామానికి చెందిన తాళ్ల లావణ్య, మంగలి అరుణ, ర్యాగట్లపల్లికి చెందిన సాయి కుమార్, వేములఘాట్‌కు చెందిన కవితలకు రూ.60వేల చొప్పున చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాలమేరకు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్, జగదేవ్‌పూర్‌మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నక్క రాములు, శివారెడ్డి, రమేష్‌గౌడ్, అజ్గర్, అంజి, ఉపేందర్, అరుణ్, దప్పు గణేష్, శ్రావణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా అయ్యప్ప ఊరేగింపు

**రామచంద్రాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రతిసంవత్సరం నియమానుసారం బిహెచ్ఈఎల్‌లో 25న మండల పూజను పురస్కరించుకుని అయ్యప్ప ఊరేగింపును ఈసారి గురువారం కనులపండువగా నిర్వహించారు. అంబారిని ఎక్కి ఆదిదేవుడు కదలిరాగా పంచవాయిద్యాలు నృత్యాలు, శరణుఘోషలతో భెల్ టౌన్‌షిప్ భక్తి పారవశ్యంతో మునిగిపోయింది. భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీనివాస థియేటర్ నుంచి ఊరేగింపు బుధవారం సాయంత్రం 6గంటలకు ప్రారంభం అయింది. అయ్యప్పదేవాలయ గురుస్వామి పరమేశ్వరన్‌పిళ్లై గురుస్వామి ఆధ్వర్యంలో ఊరేగింపు ప్రారంభం అయింది. రాత్రికి అయ్యప్ప ఊరేగింపు ముగిసింది. ఈ కార్యక్రమంలో బెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి రాజు, ఆయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంపివి రమణ, అధికారులు, కమిటీ బాధ్యులు, గురుస్వాములు, మాలధారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జెండాకు నూరేళ్లు

-డివిజన్ కార్యదర్శి ఆనంద్



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న డివిజన్ కార్యదర్శి ఆనంద్

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ డివిజన్ సిపిఐ కమిటి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా సిపిఐ డివిజన్ సహాయకార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు పేదప్రజల హక్కులసాధన కోసం నిరంతరం కృషి చేస్తోందని గుర్తుచేశారు. దున్నేవారిదే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం నడిపి వేలాదిఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సిపిఐకి ఉందని ఆనందం వ్యక్తంచేశారు. అవినీతిని రూపుమాపేందుకు దేశంలో ఉన్న 30శాతం యువత ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు దత్తురెడ్డి, చిరంజీవి, ఉప్పాల అశోక్, సతీష్, ప్రేమ్‌కుమార్, ఆలయ్య, లక్ష్మయ్య, పండ్లబండి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న రాకేష్‌శెట్కార్

**సిర్గాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో పోలీస్‌పటేల్ బాబూపటేల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్‌శెట్కార్ పాల్గొన్నారు. నూతనగృహంలోకి ప్రవేశంచేసిన కుటుంబసభ్యులకు రాకేశ్‌శెట్కార్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్‌పాటిల్, శివాజీపాటిల్ గుండేరావు పాటిల్, నాగల్‌గిద్ద మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్‌పాటిల్, నారాయణఖేడ్ మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్ ఎన్ఎస్‌యు అధ్యక్షులు సాయి దిగ్వాల్, గంగాధర్ మాస్టర్, అంతుపాటిల్, ధనజపాటిల్, రాముపాటిల్, దివాకర్, వెంకట్, జైవంత్, విఠల్‌రెడ్డి, తుకారాం, హన్మంత్, సంజీవ్, పండరిరెడ్డి, జగదీష్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలకు రంగులు వేయించిన ఉపాధ్యాయులు

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్‌గ్రామంలోని ప్రాథమికపాఠశాలకు ఉపాధ్యాయులు తమ స్వంతడబ్బులతో పాఠశాలభవనానికి రంగులు వేయించి తరగతిగదులను అందంగా అలంకరించారు. తరగతిగదుల్లో రంగురంగుల పెయింటింగ్‌తో బొమ్మలు వేయించడం, పాఠశాలభవనానికి రంగులువేయించి అందంగా బోర్డునురాయించి పాఠశాలను అందంగా ముస్తాబుచేయించారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల సేవానిరతిని విద్యార్థులతో పాటు పోషకులు అభినందించారు.